కేసులు, నిర్బంధాలకు భయపడేది లేదు

- మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్‌రెడ్డి

మునుగోడు,అక్టోబర్26 : బెటాలియన్‌లో పోలీస్ కుటుంబాలను పరామర్శించడానికి వెళితే పోలీసులు ప్రజాస్వామిక పద్ధతుల్లో తనను అరెస్ట్ చేశారని, నిర్బంధాలకు భయపడేది లేదని మాజీ ఎమ్మెల్యే కంచర్ల భూపాల్ రెడ్డి అన్నారు. అన్నెపర్తి బెటాలియన్‌లో కానిస్టేబుళ్లను సస్పెండ్ చేయడంతో ఆందోళన చేస్తున్న వారి కుటుంబాలను పరామర్శించేందుకు వెళ్లిన మాజీ ఎమ్మెల్యేను పోలీసులు అరెస్ట్ చేసి మునుగోడు పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న బీఆర్‌ఎస్ పార్టీ నాయకులు చెరుకు సుధాకర్, నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి, స్థానిక నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పోలీస్ స్టేషన్‌కు తరలివచ్చారు. ఈ సందర్భంగా కంచర్ల మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకిచ్చిన వాగ్దానాలను నెరవేర్చలేక, సమస్యలను పక్కదోవ పట్టించేందుకు ఇలాంటివి సృష్టిస్తుందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై సమాజంలోని అన్ని వర్గాలు తీవ్ర వ్యతిరేకతతో ఉన్నాయని పేర్కొన్నారు.

అంబుజాపై అభిప్రాయం చెప్పమంటే ఆరోపణలా..?

- ఏడాదికే రాష్ట్రంలో రేవంత్ సర్కార్‌పై తీవ్ర వ్యతిరేకత
- విలేకరుల సమావేశంలో బీఆర్‌ఎస్ నాయకులు కటికం, మందడి

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ మాజీ చైర్మన్ సైదిడ్డి

నల్లగొండ, అక్టోబర్ 26: మూసీ ప్రక్షాళన చేస్తామని చెప్పి అంబుజా సిమెంట్ ఫ్యాక్టరీతో నల్లగొండను నాశనం చేయటం సరికాదని, అసలు ఈ ఫ్యాక్టరీని మీరు పెట్టమంటున్నారా, వద్దంటారా అని కోమటిరెడ్డి సోదరులను అడిగితే తాము అధికార పక్షంలో ఉన్నామనే విషయాన్ని కూడా మర్చిపోయి కార్యకర్తలను ఉసిగొల్పి మాటలతో రెచ్చగొట్టుడేందని బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు కటికం సత్తయ్య గౌడ్, మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి రెడ్డి ప్రశ్నించారు. శనివారం జిల్లా కేంద్రంలోని మాజీ ఎమ్మెల్యే కంచర్ల క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. బీఆర్‌ఎస్ పాలనలో ఐదేండ్లు అధికారం అనుభవించి తర్వాత కాంగ్రెస్‌లోకి వెళ్లిన నేతలకు స్థానిక ఎన్నికల్లో టికెట్లు రావనే భయంతో అడ్డగోలుగా మాజీ ఎమ్మెల్యే కంచర్లపై, బీఆర్‌ఎస్ నాయకులపై స్థాయికి మించి విమర్శలు చేస్తున్నారని, వారు పద్ధతి మార్చుకోక పోతే తగిన గుణపాఠం చెబుతామని హెచ్చరించారు. నల్లగొండ అభివృద్ధికి కంచర్ల రూ.1,350 కోట్లు తెచ్చారని, హైదరాబాద్ రోడ్డు, ఐటీ హబ్, మెడికల్ కళాశాల వంటివి పూర్తి చేశారని, కళాభారతి, ఉదయ సముద్రం ఆధునీకరణ వంటికి కేటాయించిన నిధులను మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి ఇతర పనులకు మళ్లించారని విమర్శించారు. ఆయన మంత్రిగా ఉండి కూడా నియోజకవర్గ అభివృద్ధికి ఒక్క రూపాయి కూడ స్వయంగా తీసుకు రాలేదన్నారు.

ఐదుసార్లు గెలిచిన కోమటిరెడ్డి ఏం చేశారు

కనగల్ మాజీ ఎంపీపీ కరీంపాషా మాట్లాడుతూ భూపాల్ రెడ్డి ఒక్కసారి గెలిచి రూ.1,350 కోట్లతో నల్లగొండను అభివృద్ధి చేస్తే ఐదు సార్లు గెలిచిన కోమటిరెడ్డి ఏం చేశారో చెప్పాలన్నారు. ఈ సర్కారుకు మానవత్వం లేదని పోలీసుల భార్యల ఆవేదనను అర్థం చేసుకోవడం లేదని, స్వయానా మహిళా మంత్రే మహిళలపై అనుచిత వ్యాఖ్యలు చేయటం సిగ్గు చేటని ఐసీడీఎస్ మాజీ ఆర్వో మాలె శరణ్యా రెడ్డి విమర్శించారు. కంచర్ల ఇచ్చిన బీ ఫామ్ మీద గెలిచి ఇయ్యాల ఆయననే విమర్శిస్తున్న వారికి ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని ఉద్యమనేత సింగం రామ్మోహన్, బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు దేప వెంకట్‌రెడ్డి, ఎస్సీ అధ్యక్షుడు కందుల లక్ష్మయ్య అన్నారు. సమావేశంలో మాజీ జడ్పీటీసీ నారబోయిన భిక్షం, మాజీ కౌన్సిలర్ మెరుగు గోపీనాథ్, బీఆర్‌ఎస్ తిప్పర్తి మండలాధ్యక్షుడు పల్‌రెడ్డి రవీందర్ రెడ్డి, వంగాల సహదేవరెడ్డి, ఐతగోని యాదయ్య, మారగోని గణేశ్, దొడ్డి రమేశ్, మేడి శెట్టి యాదయ్య, రావుల శ్రీనివాస్‌రెడ్డి, జమాల్ ఖాద్రి, యుగందర్‌రెడ్డి, నాగేశ్వర్ రావు, శంకర్, తవిటి కృష్ణ, సందీప్‌రెడ్డి, జనార్దన్‌రావు, కృష్ణయ్య, కట్ట శ్రీను పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్ పరామర్శ

బావోజీని పరామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే రవీంద్రకుమార్

చందంపేట(నేరేడుగొమ్ము), అక్టోబర్ 26: నేరేడుగొమ్ము మండలం వైజాగ్ కాలనీకి చెందిన మాజీ సర్పంచ్, బీఆర్ఎస్ నాయకుడు దూడ బావోజీ తల్లి అమ్మోరమ్మ శనివారం మృతిచెందింది. ఆమె మృతదేహానికి మాజీ ఎమ్మెల్యే రమావత్ రవీంద్రకుమార్ పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట మాజీ పీఏసీఎస్ చైర్మన్ ముక్కమల బాలయ్య, మాజీ వైస్ ఎంపీపీ సుభాష్‌గౌడ్, హన్మానాయక్, మాజీ సర్పంచ్ పల్సవెంకటయ్య, రాములు, వద్త్య బాలు, నరేశ్, ఎస్‌కే.బషీర్, తులసీరాం ఉన్నారు.

బాల్య వివాహాల రహిత జిల్లాగా నల్లగొండను తీర్చిదిద్దాలి

- బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు అంజన్‌రావు

సమావేశంలో మాట్లాడుతున్న పొనుగోటి అంజన్‌రావు

నల్లగొండ, అక్టోబర్ 26: నల్లగొండను బాల్య వివాహాల రహిత జిల్లాగా తీర్చిదిద్దాలని బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యుడు పొనుగోటి అంజన్‌రావు అన్నారు. అశ్రిత ఎన్జీఓ ఆధ్వర్యంలో శనివారం టీఎన్జీవోస్ భవన్‌లో జరిగిన జిల్లాస్థాయి కన్వర్జెన్సీ సమావేశంలో ఆయన మాట్లాడారు. బాల్య వివాహాల నిరోధక చట్టం ఏర్పడి 18 ఏండ్లు అవుతున్నప్పటికీ ఇంకా బాల్య వివాహాలు జరుగటం దురదృష్టకరమన్నారు. దీనిపై ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును స్వాగతించారు. నల్లగొండలో బాల్య వివాహాలు జరుగకుండా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. సమావేశంలో బాలల సంక్షేమ సమితి చైర్మన్ చింత కృష్ణ, ఐసీడీఎస్ పీడీ కృష్ణవేణి, సహాయ కార్మిక శాఖ అధికారి అరుణ, యూనిసెఫ్ ప్రతినిధి డేవిడ్ రాజు, కొండ వెంకన్న, ఈద భాస్కర్, ఎర్ర శివరాజ్, గణేశ్, మాధివిరెడ్డి, పర్వతాలు, శోభారాణి, రాజు, యాదగిరి, సుమలత, నాగమణి, నాగయ్య, శ్రీనివాస్ పాల్గొన్నారు.

హెచ్ఐవీపై అవగాహన సదస్సు

నల్లగొండ సిటీ అక్టోబరు 26 : ఎయిడ్స్ నియంత్రణ సంస్థ, వైఆర్‌జీ కేర్ ఆధ్వర్యంలో శనివారం కనగల్ మండల కేంద్రంలో ప్రజలకు ఎయిడ్స్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం ఉచిత వైద్య పరీక్షలు చేపట్టి అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు. వైఆర్‌జీకేర్ లింక్ వర్కర్ సింగపంగా వెంకన్న, ప్రభుత్వ వైద్యశాల డీఎస్ కౌన్సిలర్ లింగస్వామి, ఎస్‌ఎస్‌కే మేనేజర్ కొత్తపల్లి రమేశ్, ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★హైదరాబాద్ & తెలంగాణ జిల్లాల్లోని ప్రముఖ టెలికాం టవర్ కంపెనీలో పనిచేయడానికి డిప్లొమా/ ITI చదివిన ఎలక్ట్రీషియన్లు కావలెను. ఫోన్: 9177333978.
NLG-NT-98842

PLOT FOR SALE
★గజం: 2,500/- నార్కెట్‌పల్లి దగ్గర గేటెడ్ కమ్యూనిటీ వెంచర్‌లో స్విమ్మింగ్ పూల్, కాటేజీ, 30 పండ్ల మొక్కలు, 30 ఎర్రచందనం మొక్కలతో 5 & 10 గుంటల ప్లాట్స్ అమ్మబడును. దసరా ఆఫర్ 10 గ్రా. గోల్డ్ కలదు. 6304222202.
NT-338782

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available
Minimum 4 Lines,
Extra Line - Extra Amount
5% GST అదనం
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.

నల్లగొండ : 9182777626	నల్లగొండ : 9182777635	దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059	సూర్యాపేట : 9182777630	భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059	కోదాడ : 9182777196	చౌటుప్పల్ : 9182777638

శాంతి భద్రతల పరిరక్షణే ప్రధాన కర్తవ్యం

- ఎస్పీ శరత్‌చంద్ర పవార్

బైక్ ర్యాలీని ప్రారంభిస్తున్న ఎస్పీ శరత్‌చంద్ర పవార్

నీలగిరి, అక్టోబర్26 : శాంతి భద్రతలే పోలీసుల ప్రధాన కర్తవ్యమని ఈ విషయంలో తమ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పని చేస్తారని ఎస్పీ శరత్‌చంద్ర పవార్ అన్నారు. పోలీసుల సంస్మరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం జిల్లా కేంద్రంలో నిర్వహించిన బైక్ ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరవీరుల త్యాగాలకు గుర్తుగా పది రోజులపాటు ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజా సంక్షేమం, శాంతి భద్రతల పరిరక్షణలో జిల్లా పోలీస్ శాఖ నిరంతరం కృషి చేస్తుందన్నారు. బైక్ నడిపేవారు హెల్మెట్‌ను తప్పక ధరించాలని, రోడ్డు భద్రత నియమాలను పాటించాలని సూచించారు. బైక్ ర్యాలీ అమరవీరుల స్తూపం నుంచి క్లాక్‌టవర్ సెంటర్, గుండగోని మైసయ్య విగ్రహం, ప్రకాశం బజార్, డీఈఓ కార్యాలయం నుంచి తిరిగి క్లాక్‌టవర్ సెంటర్‌వరకు సాగింది. కార్యక్రమంలో అదనపు ఎస్పీ రాములునాయక్, డీఎస్పీలు శివరాంరెడ్డి, రమేశ్, శ్రీనివాసులు, సీఐలు రాజశేఖర్‌రెడ్డి, డానియల్‌కుమార్, నాగరాజు, సైదులు, రాఘవరావు, కొండల్‌రెడ్డి, ఆర్ఐ సంతోశ్, శ్రీను, నూరప్పనాయుడు, ఎస్ఐలు నాగరాజు, సైదాబాబు, శంకర్, సురేశ్ పాల్గొన్నారు.

28న మున్సిపల్ సర్వసభ్య సమావేశం

నీలగిరి, అక్టోబర్ 26 : నల్లగొండ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశం ఈ నెల 28న చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించనున్నట్లు కమిషనర్ సయ్యద్ ముసాబ్ అహ్మద్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సమావేశానికి సభ్యులు సకాలంలో, అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

28న నల్లగొండలో జాబ్ మేళా

నల్లగొండ రూరల్, అక్టోబర్ 26: జిల్లాలోని నిరుద్యోగ యువతకు ప్రైవేట్ కంపెనీల్లో ఉద్యోగాల కోసం నిర్మాణ్ ఎన్జీఓ సంస్థ (ఈసీఐఎల్) ఆధ్వర్యంలో ఈ నెల 28న ఉదయం 10 నుంచి 3 గంటల వరకు నల్లగొండలోని ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో మెగా జాబ్‌మేళా నిర్వహిస్తున్నట్లు జిల్లా ఉపాధి కల్పన అధికారి ఎన్. పద్మ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్ఎస్‌సీ, ఐటీఐ, ఇంటర్, డిప్లొమా ఉత్తీర్ణులై 18 నుంచి 35 సంవత్సరాల మధ్య వయసున్న స్త్రీ, పురుషులు అర్హులని పేర్కొన్నారు. ఆసక్తిగల వారు బయోడేటాతో హాజరుకావాలని కోరారు. వివరాలకు సెల్ నంబర్ 8179651302, 8179809883 నంబర్‌లను సంప్రదించాలని సూచించారు.

జాతీయ సాహస శిబిరంలో గురుకుల విద్యార్థిని

రామగిరి, అక్టోబర్ 26: హిమాచల్ ప్రదేశ్‌లోని ధర్మశాలలో నిర్వహిస్తున్న ఎన్ఎస్ఎస్ జాతీయ సాహస శిబిరంలో నల్లగొండ జిల్లా చర్లపల్లిలోని సాంఘిక సంక్షేమశాఖ మహిళా గురుకుల డిగ్రీ కళాశాల విద్యార్థిని పి.రవళి పాల్గొంటున్నారు. ఆమె ఎంజీయూ తరపున శిబిరంలో పాల్గొంటున్నారు. శనివారం నిర్వహించిన రోప్‌క్రాట్, రోప్‌బైండింగ్, రాక్ క్లైమింగ్‌లో ఆమె ప్రతిభ కనబర్చినట్లు కళాశాల ఎన్ఎస్ఎస్ పీఓ అపర్ణ, ప్రిన్సిపాల్ పవిత్రవాణికర్ణ తెలిపారు.

ట్రాక్టర్‌ను ఢీకొన్న లారీ.. ఇద్దరికి గాయాలు

నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 : కూలీల ట్రాక్టర్‌ను లారీ ఢీకొనడంతో ఇద్దరికి గాయాలయ్యాయి. ఈ ఘటన మండలంలోని ఎల్లారెడ్డిగూడెం సమీపంలో శనివారం రాత్రి చోటు చేసుకుంది. ఎస్ఐ క్రాంతికుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నరసరావుపేట గ్రామానికి చెందిన 10 మంది కూలీలు పత్తి ఏరేందుకు ఎల్లారెడ్డిగూడెం గ్రామానికి వలస వచ్చి గ్రామ శివారులో నివాసముంటున్నారు. గ్రామ సమీపంలోని రైతుల పొలాల్లో పత్తి ఏరిన తర్వాత ట్రాక్టర్‌లో తిరిగి వస్తుండగా నార్కట్‌పల్లి నుంచి నల్లగొండకు వెళ్తున్న లారీ ఢీకొట్టింది. దాంతో ట్రాక్టర్‌లో ఉన్న ధనలక్ష్మి, మారమ్మకు తీవ్ర గాయాలయ్యాయి. మరో 8 మందికి స్వల్ప గాయాలయ్యాయి. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం నల్లగొండ ప్రభుత్వ దవాఖానకు తరలించారు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తెలిపారు.

మూసీ పునరుజ్జీవ సభ స్టేజీని ఢీకొని యువకుడి మృతి

అడ్డగూడూరు, శాలిగౌరారం అక్టోబర్ 26: కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం జరిగే మూసీ పునరుజ్జీవన సభకోసం ఏర్పాటు చేసిన స్టేజీని ఢీకొని యువకుడు మృతి చెందాడు. ఈ ఘటన యాదాద్రి భువనగిరి జిల్లా మానాయికుంట గ్రామశివారులోని మూసీ బ్రిడ్జిపై శనివారం రాత్రి జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం..సూర్యాపేటలోని కుడకుడకు చెందిన తూర్పాటి చరణ్(17) కుటుంబ సభ్యులతో కలిసి పత్తి తీసేందుకు శాలిగౌరారం మండలం గురజాల గ్రామశివారున గుడిసెలు వేసుకొని ఉంటున్నారు. శనివారం రాత్రి గురజాల నుంచి మానాయికుంట గ్రామానికి బైక్‌పై వెళ్తుండగా బ్రిడ్జిపై సభ కోసం ఏర్పాటు చేసిన స్టేజీని ఢీకొని తీవ్రగాయాలతో అపస్మారక స్థితిలోకి వెళ్లాడు. వెంటనే స్థానికులు పోలీసులుకు సమాచారం ఇవ్వడంతో 108లో నకిరేకల్ దవఖానాకు తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు పోలీసులు తెలిపారు. బతుకుదెరువు కోసం వచ్చిన యువకుడు మృతి చెందడంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.

సీసీఐ కేంద్రాలు ప్రారంభించాలి

నకిరేకల్, అక్టోబర్ 26 :వర్షాలకు పత్తి చేన్లు దెబ్బతింటున్నాయని, ప్రభుత్వం వెంటనే పత్తి కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, పత్తిని కొనుగోలు చేయాలని సీపీఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యురాలు కందాల ప్రమీల డిమాండ్ చేశారు. శనివారం నకిరేకల్ మండలం కడపర్తి గ్రామంలో పార్టీ గ్రామశాఖ మహాసభలో ఆమె మాట్లాడారు. అనంతరం కడపర్తి గ్రామ కార్యదర్శిగా గజ్జి రామచంద్రయ్య, సహాయ కార్యదర్శిగా భూపతి వెంకన్నను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. పార్టీ మండల కార్యదర్శి రాచకొండ వెంకట్‌గౌడ్, వెంకటేశ్వరు పాల్గొన్నారు.

పేదింటి ఆడబిడ్డలకు వరం కల్యాణలక్ష్మి

- ఎమ్మెల్యే వేముల వీరేశం

కల్యాణలక్ష్మి చెక్కులు అందిస్తున్న ఎమ్మెల్యే వేముల వీరేశం

నార్కట్‌పల్లి, అక్టోబర్ 26 : నిరుపేద ఆడ బిడ్డలకు కల్యాణ లక్ష్మి పథకం వరమని నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు మంజూరైన కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో అందించారు. కార్యక్రమంలో తాసీల్దార్ వెంకటేశ్వర్లు, ఇన్‌చార్జి ఎంపీడీఓ సుధాకర్, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

ఉదయసముద్రం ప్రాజెక్టు సందర్శన

మండలంలోని బ్రాహ్మణ వెల్లెంల గ్రామంలోని ఉదయ సముద్రం ప్రాజెక్టును ఎమ్మెల్యే వీరేశం శనివారం సందర్శించారు. ప్రాజెక్టులోకి వదులుతున్న నీటిలోకి పూలు చల్లి పూజలు చేశారు. ప్రాజెక్టు అధికారులు ట్రయల్‌రన్ పూర్తి చేశారని, తర్వరలో సీఎం రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రాజెక్టును ప్రారంభించనున్నట్లు తెలిపారు.

మూగ జీవాలను సంరక్షించుకోవాలి

- ఎమ్మెల్యే లక్ష్మారెడ్డి

పశుగణన వాల్ పోస్టల్‌ను ఆవిష్కరిస్తున్న ఎమ్మెల్యే

మిర్యాలగూడ రూరల్, అక్టోబర్26: మానవ జాతికి మేలు చేసే మూగ జీవాలను సంరక్షించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. శనివారం స్థానిక పశు వైద్యశాలలో ఏడీ శంకర్‌రావుతో కలిసి పశుగణన వాల్ పోస్టల్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఏడీ శంకర్‌రావు మాట్లాడుతు ఈ నెల 25 నుంచి 2025 ఫిబ్రవరి 28 వరకు పశుగణన నిర్వహిస్తారన్నారు. రైతులు తమ పశువుల సమగ్ర సమాచారాన్ని వారికి అందించి సహకరించాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్యులు జ్ఞానేశ్వర ప్రసాద్, నాయిని దుర్గా రమాదేవి, సందీప్, స్వప్న, మేశ్యా తదితరులు పాల్గొన్నారు.

శిలాఫలకంలో తీన్మార్ పేరు గాయబ్

ఇంటిగ్రేటెడ్ స్కూల్ కాంప్లెక్స్ శంకుస్థాపన సందర్భంగా ఏర్పాటు చేసిన శిలాఫలకం

నల్లగొండ, అక్టోబర్ 26: పేద విద్యార్థులకు కార్పొరేట్ తరహా ఉచిత విద్యను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్ పేరుతో ప్రతి నియోజకవర్గానికి ఒకటి చొప్పున నిర్మించేందుకు ఈ నెల 11న రాష్ట్రంలోని 28ప్రాంతాల్లో శంకుస్థాపనలు చేశారు. అందులో భాగంగానే నల్లగొండలోని ఎస్ఎల్‌బీసీలో మంత్రులు తుమ్మల నాగేశ్వర్‌రావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ శిలాఫలకంలో ఉమ్మడి నల్లగొండ,వరంగల్, ఖమ్మం పట్టభద్రుల నియోజక వర్గ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న పేరు లేకపోవటం గమనార్హం. తీన్మార్ మల్లన్నను కోమటిరెడ్డి వర్గం కొంత కాలంగా దూరం పెడుతున్నారనే విమర్శలు ఉన్నప్పటికీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ రెడ్లు తన గెలుపునకు సహకరించలేదని తీన్మార్ మల్లన్నే స్వయంగా అన్న విషయం తెలిసిందే. కోమటిరెడ్డి ఆదేశాలతోనే అధికారులు తీన్మార్ పేరు శిలాఫలకంపై పెట్టలేదనే విమర్శలు వస్తున్నాయి.

ఎంజీయూలో ఎన్ఎస్ఎస్ విద్యార్థుల శ్రమదానం

శ్రమదానం చేస్తున్న విద్యార్థులు

రామగిరి, అక్టోబర్ 26: మహాత్మా గాంధీ యూనివర్సిటీలో ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో శనివారం స్వచ్ఛభారత్ నిర్వహించారు. ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ పి.మద్దిలేటి హాజరై విద్యార్థులను ఉత్తేజ పర్చారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారులు నీలకంఠం శేఖర్, బగ్గు సైదులు, స్వప్న, జూనియర్ అసిస్టెంట్ ఆర్.హరికిషన్‌రావు పాల్గొన్నారు.

ఘనంగా సైన్స్ దినోత్సవం

ఎంజీయూలో శనివారం వర్సిటీ సైన్స్ కళాశాలలో జాతీయ సైన్స్ దినోత్సవం ఘనంగా నిర్వహించారు. వీసీ ఖాజా అల్తాఫ్ హుస్సేన్, శాస్త్రవేత్త రాజేందర్‌రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొని పలు అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో కన్వీనర్ వై.ప్రశాంతి, ప్రిన్సిపాల్ ప్రేమ్‌సాగర్, సైన్స్ విభాగం అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పటిష్టంగా బీఈడీ ద్వితీయ సెమిస్టర్ రికార్డుల మోడరేషన్

రామగిరి, అక్టోబర్ 26: బీఈడీ ద్వితీయ సెమిస్టర్ రికార్డుల, ఇంటర్నల్ మార్కుల మోడరేషన్ పటిష్టంగా నిర్వహించాలని ఎంజీయూ సీఈఓజీ.ఉపేందర్‌రెడ్డి, ఎడ్యుకేషన్ విభాగం బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ పారేపల్లి శంకర్ సూచించారు. శనివారం ఎంజీయూలో నిర్వహించిన బీఈడీ ద్వితీయ సెమిస్టర్ రికార్డుల, ఇంటర్నల్ మార్కుల మోడరేషన్ చైర్మన్స్, కమిటీ సభ్యుల సమావేశంలో వారు మాట్లాడారు. రికార్డుల నిర్వహణ సక్రమంగా చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో ఎంజీయూ అసిస్టెంట్ సీఈఓలక్ష్మీప్రభ, ఓయూ, బీఆర్ఏఓయూ అసిస్టెంట్ ప్రొఫెసర్స్ సుజాత, సునీత, దుర్గేశం, పడాల లక్ష్మణ్ పాల్గొన్నారు.

ఎమ్మెల్సీగా నర్సిరెడ్డిని గెలిపించాలి

- టీఎస్ యూటీఎఫ్

గుర్రంపోడ్, అక్టోబర్ 26: వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా అలుగుబెల్లి నర్సిరెడ్డిని మరొకసారి గెలిపించుకుందామని టీఎస్ యూటీఎఫ్ మండలాధ్యక్షుడు కోదాటి మధుసూదన్ అన్నారు. శనివారం మండలంలోని ఆదర్శ పాఠశాల, తేనెపల్లి ఉన్నత పాఠశాలలో ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించి మట్లాడారు. అర్హత గల ఉపాధ్యాయులందరూ ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. అనంతరం ఫారం-19 ను ఉపాధ్యాయులకు అందించారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షుడు కోదాటి మధుసూదన్, ప్రధాన కార్యదర్శి భూతం సైదులు, తేనెపల్లి ప్రధానోపాధ్యాయుడు వహీదుద్దీన్, మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రాగిణి,ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంటల సర్వేలో ఏఈఓల అవస్థలు

తిరుమలగిరి(సాగర్), అక్టోబర్ 26: కేంద్రం ప్రవేశపెట్టిన డిజిటల్ క్రాప్ సర్వే మండల వ్యాప్తంగా ఏఈవోలు సర్వేలు చేపట్టారు. రెండు, మూడు రోజుల నుంచి మండల వ్యాప్తంగా ఏఈవోలు పంట పొలాలను డిజిటల్ సర్వే నిర్వహిస్తున్నారు. కొన్ని గ్రామాల్లో నెట్‌వర్క్ సరిగా లేక , ఒక వైపు పనిభారం, సహాయకులు లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నట్లు ఏఈఓలు వాపోతున్నారు. భూమిలో పంట వివరాలను నమోదు చేయాల్సి ఉండడంతో సీజన్‌లో రైతులు ఏ రకమైన పంటలు పండిస్తున్నారో వాటిని ఆన్‌లైన్ ద్వారా వివరాలను నమోదు చేయాల్సి ఉంది. కొంత సాంకేతిక సమస్యలతో సర్వేలో ఇబ్బందులు ఎదురవతున్నాయని ఏఈవోలు వాపోతున్నారు. ఇప్పటికైన ప్రభుత్వం సహాయకులు నియమించి సమస్యలు పరిష్కరించాలని కోరారు.

బోయవాడ యూఆర్ఎస్‌ను పరిశీలించిన కలెక్టర్

విద్యార్థులతో మాట్లాడుతున్న కలెక్టర్ నారాయణరెడ్డి

రామగిరి, అక్టోబర్ 26: నల్లగొండ బోయవాడలోని యూఆర్ఎస్(అర్బన్ రెసిడెన్షియల్ స్కూల్)ను శనివారం జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి తనిఖీ చేశారు. గత నెల 24న పాఠశాలను తనిఖీ చేసిన కలెక్టర్ విద్యార్థులు మౌలిక వసతుల లేమితో ఇబ్బంది పడుతున్నట్లు గమనించారు. ప్రత్యేక నిధులు కేటాయించి మరమ్మతులు చేయించారు. పాఠశాల నిర్వహణ బాధ్యతను సీసీకి అప్పగించడంతో ఫ్యాన్లు, మరుగుదొడ్లు సమకూరాయి. ఆయన వెంటన డీఈఓ భిక్షపతి, సెక్టోరియల్ అధికారి రామచంద్రయ్య ఉన్నారు.

ధాన్యం కొనుగోళ్లు వేగవంతం చేయాలి

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

చిట్యాల : ధాన్యం కొనుళ్లను పరిశీలిస్తున్న అదనపు కలెక్టర్

నార్కట్‌పల్లి/చిట్యాల, అక్టోబర్ 26 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోళ్లను వేగవంతం చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ శ్రీనివాస్ అన్నారు. శనివారం డీసీఎస్ఓ వి.వెంకటేశ్వర్లు, డీఎం హరీశ్‌తో కలిసి నార్కట్‌పల్లి మండలంలోని ఎల్లారెడ్డిగూడెం, నార్కట్‌పల్లిలో, చిట్యాలలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో కొనుగోళ్లను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఇప్పటి వరకు 325 కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి, 2400 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసినట్లు తెలిపారు. సన్న ధాన్యం కొనుగోలు కోసం ప్రత్యేకంగా 80 సెంటర్లను ప్రారంచినట్లు పేర్కొన్నారు.

అమరవీరుల త్యాగాలు మరువలేనివి

- సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

రక్తదానం చేస్తున్న పోలీసులు.

మిర్యాలగూడ, అక్టోబర్ 26: పోలీసు అమరవీరుల త్యాగాలు మరువలేనివని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. శనివారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పట్టణంలోని ఎంవీఆర్ కన్వెన్షన్ హాల్‌లో నిర్వహించిన రక్తదాన శిబిరాన్ని డీఎస్పీ రాజశేఖర్‌రాజుతో కలిసి ప్రారంభించి మాట్లాడారు. విధి నిర్వహణలో ప్రజల రక్షణకోసం అమరులైన పోలీసుల కుటుంబాలకు ప్రభుత్వం అన్ని వేళలా అండగా ఉంటుందన్నారు. శిబిరంలో 60 మంది పోలీసు సిబ్బంది రక్తదానం చేశారు. కార్యక్రమంలో సీఐలు వీరబాబు, నాగార్జున, కరుణాకర్, ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

కొనుగోలు కేంద్రాలను వినియోగించుకోవాలి :డీసీఎస్ఓ

రికార్డులు తనిఖీ చేస్తున్న డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు

కట్టంగూర్/కేతేపల్లి, అక్టోబర్ 26 : ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు వినియోగించుకోవాలని డీసీఎస్ఓ వెంకటేశ్వర్లు అన్నారు. కట్టంగూర్ మండలంలోని అయిటిపాముల గ్రామంలో, కేతేపల్లి మండలంలోని ఇనుపాముల గ్రామంలో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఆయన పరిశీలించారు. రైతులతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. కాంటా వేసిన ధాన్యాన్ని వెంటనే మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. ఆయన వెంట సివిల్ సప్లయ్ డీటీ రాచకొండ జ్యోతి, ఏపీఎం కస్పరాజు సైదులు, సీసీలు కాడింగ్ శంకర్, జక్కలి భవాని, లక్ష్మి ఉన్నారు.

రాష్ట్రస్థాయి క్విజ్‌లో నల్లగొండ విద్యార్థుల ప్రతిభ

విద్యార్థిని అభినందిస్తున్న డీఈఓ భిక్షపతి

రామగిరి, అక్టోబర్ 26: రెడ్ రిబ్బన్ యూత్ ఫెస్ట్ ఆధ్వర్యంలో శుక్రవారం హైదరాబాద్‌లో నిర్వహించిన రాష్ట్ర స్థాయి క్విజ్ పోటీల్లో నల్లగొండలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్ర స్థాయిలో ద్వితీయ స్థానం సాధించినట్లు పాఠశాల హెచ్ఎం యూసుఫొద్దీన్ తెలిపారు. ప్రతిభ కనబర్చిన టెన్త్ విద్యార్థులు సీహెచ్.అభినాశ్, కె.విశాల్‌ను డీఈఓ భిక్షపతి అభినందించారు. కార్యక్రమంలో సమగ్రశిక్ష సెక్టోరియల్ అధికారి ఆర్.రామచంద్రయ్య, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక ఆర్టీసీ బస్సులు : ఆర్ఎం

నల్లగొండ సిటీ, అక్టోబరు 26 : కార్తీక మాసాన్ని పురస్కరించుకొని నల్లగొండ రీజియన్ పరిధిలోని అన్ని డిపోల నుంచి ఏపీలోని పంచారామ క్షేత్రాలకు ప్రత్యేక డీలక్స్ బస్సులు నడపనున్నట్లు ఆర్టీసీ రీజినల్ మేనేజర్ రాజశేఖర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అమరావతిలోని అమరలింగేశ్వరస్వామి, భీమవరంలోని సోమేశ్వరస్వామి, పాలకొల్లులోని క్షీరలింగేశ్వరస్వామి, ద్రాక్షారామంలోని భీమేశ్వరస్వామి, సామర్లకోటలోని భీమలింగేశ్వస్వామి క్షేత్రాలకు నవంబరు 3,10,17,24 తేదీల్లో రాత్రి 8 గంటలకు అన్ని డిపోల నుంచి బస్సులు బయల్దేరుతాయని పేర్కొన్నారు. ఈ బస్సుల్లో పెద్దలకు రూ.2 వేలు, పిల్లలకు రూ.1200 చార్జి ఉంటుందని తెలిపారు.కార్తీక పౌర్ణమి సందర్భంగా నవంబరు 13న తమిళనాడులోని అరుణాచలగిరి సందర్శనకు కూడా ప్రత్యేక బస్సులు నడిపిస్తామని పేర్కొన్నారు.

30న నల్లగొండలో సీపీఐ శతవార్షికోత్సవ సభ

మాట్లాడుతున్న సీపీఐ జాతీయ నాయకుడు పల్లా వెంకట్‌రెడ్డి

రామగిరి, అక్టోబర్ 26: సీపీఐ శతవార్షికోత్సవ సభను ఈ నెల 30న నల్లగొండలో నిర్వహించనున్నట్లు పార్టీ జాతీయ సమితి సభ్యుడు పల్లా వెంకట్‌రెడ్డి తెలిపారు. శనివారం స్థానిక మగ్ధూం భవన్‌లో నిర్వహించిన ఉమ్మడి జిల్లా సీపీఐ నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సభకు పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై విజయవతం చేయాలని కోరారు. సమావేశంలో పార్టీ నల్లగొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, సూర్యాపేట, భువనగిరి జిల్లాల కార్యదర్శులు బెజవాడ వెంకటేశ్వర్లు, గోదా శ్రీరాములు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నర్సింహారెడ్డి, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్‌రావు, మల్లేపల్లి ఆదిరెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు పాల్గొన్నారు.

నాగార్జునసాగర్‌ను సందర్శించిన ట్రైనీ అధికారులు

బీసీ గురుకుల పాఠశాలను సందర్శించిన అధికారులు

నందికొండ, అక్టోబర్ 26 : నాగార్జునసాగర్‌లోని ప్రభుత్వ కార్యాలయాలను, పాఠశాలలను ట్రైనీ సివిల్ సర్వీసెస్ అధికారులు కుద్యారాసు, సుమన్‌నోల, సన్నార నిరేధన్, పూర్ణిమ సుడెన్, దిగ్విజయ సింగ్, కునాల్ గురురాణి, అభిషేక్ కంజన్, రశ్మి షితోల్, అషితోక్ సేట్, పాయల్ మీనా అధికారుల బృందం శనివారం సందర్శించారు. హిల్‌కాలనీ బీసి గురుకుల పాఠశాల, మున్సిపాలిటీ కార్యాలయాన్ని సందర్శించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సాగర్ డ్యాం, క్రస్ట్ గేట్లు, గ్యాలరీలను సందర్శించారు. వారి వెంట మున్సిపల్ కమిషనర్ శ్రీనివాస్, ఆర్ఐ దండ శ్రీనివాస్, ఎంఈఓ తరిరాము, ప్రిన్సిపాల్ రాజశేఖర్, ఎన్నెస్పీ ఏడీఈ శ్రీనివాస్, ఏఈ సత్యనారాయణ ఉన్నారు.